

బోర్లం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ప్రచార హోరు.. బీఆర్ఎస్ జోరు

నస్రుల్లాబాద్/బాన్సువాడ రూరల్/దోమకొండ రూరల్/రాజంపేట్/బీబీపేట్/భిక్కనూరు, అక్టోబర్ 31 : జిల్లాలోని మండల కేంద్రాలు, గ్రామాల్లో గులాబీ దండు ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నది. తొమ్మిదిన్నర ఏండ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకూ వివరిస్తూ తమ దైన శైలిలో దూసుకెళ్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. నస్రుల్లాబాద్ మండలంలోని మిర్జాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నస్రుల్లాబాద్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, ఎంపీపీ పాల్త్య విఠల్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మాజిద్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రాము, సర్పంచులు పురం లక్ష్మి, దుర్గం శ్యామల, ఎంపీటీసీ సభ్యురాలు రమాదేవి, విండో చైర్మన్ మారుతి, నాయకులు పురం వెంకటి, మోహన్, దొబ్బల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి విజయం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, ఎంపీటీసీ శ్రావణి, బోర్లం సొసైటీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జలీల్, మన్నె చిన్న సాయిలు, జెగ్గ ఆనంద్, మంజూరు తదితరులు పాల్గొన్నారు. దోమకొండతోపాటు అంచనూర్, అంబారీపేట్, ముత్యంపేట్, గొట్టిముక్కుల తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు గంథ్ర మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. అనంతరం ఆయన మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారద, భిక్కనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుంచాల శేఖర్, సర్పంచ్ అంజలి, ఉపసర్పంచ్ శ్రీకాంత్, సొసైటీ చైర్మన్ నాగరాజ్‌రెడ్డి, ఎంపీటీసీలు రమేశ్, శంకర్, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పోచయ్య, శ్రీనివాస్, బుర్రి రవికుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రాజంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బస్టాండు దగ్గరలో ఉన్న దుకాణాలకు వెళ్లి వ్యాపారస్తులను కలుస్తూ, ఇంటింటికీ తిరగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నల్లవెల్లి అశోక్, దుబ్బని శ్రీకాంత్, శ్రీరాం సురేశ్, మచ్చ భాస్కర్, బచ్చుగారి నర్సింహులు, నాయిని స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు. బీబీపేట్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.భిక్కనూర్‌తోపాటు కాచాపూర్, పెద్దమాల్లారెడ్డి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



నస్రుల్లాబాద్ మండలం మిర్జాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దోమకొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంథ్ర మధుసూధన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు



రాజంపేటలో మహిళలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ప్రచారం చేస్తున్న నాయకులు



బీబీపేట్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



భిక్కనూర్‌లో..

# సిపాయిల సేవలు వెలకట్టలేనివి

## కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, అక్టోబర్ 31 : దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సరిహద్దులో పని చేస్తున్న సిపాయిల సేవలు వెలకట్టలేనివని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జాతీయ సమైక్యత, సమగ్రతలను కాపాడుతూ, దేశ రక్షణ కోసం తమ కుటుంబాలకు దూరంగా సరిహద్దులో విధులు నిర్వహిస్తున్న సిపాయిల త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. పబ్లిక్ సర్వీస్‌లో ఉన్న మనం కూడా దేశం కోసం కొంత సమయం వెచ్చించాలని, అవసరమైతే అదనంగా పనిచేయాలని అన్నారు. మన రాజ్యాంగం సమాజంలో 18 ఏండ్లు నిండిన అందిరికీ సమానంగా ఓటు హక్కు కల్పించిందని, నైతిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ దార్శనికతతో లభ్యమైన దేశ ఏకీకరణ, దేశ సమగ్రత, భద్రత, ఐకమత్యానికి అంకితమవుతాయని ప్రతిజ్ఞ చేయించారు. ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు వేస్తానని ఉద్యోగస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రమోహన్, డీఆర్డీవో సాయన్న, వివిధ కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**సోమేశ్వర్ ప్రాథమిక పాఠశాలలో..**

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 31 : సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ జయంతి సందర్భంగా మండలంలోని సోమేశ్వర్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సమైక్యతా దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సంతోష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్



సోమేశ్వర్ ప్రాథమిక పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

# ముమ్మరంగా వాహనాల తనిఖీ



భిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బంది

భిక్కనూర్, అక్టోబర్ 31 : ఎన్నికల కోడ్ నేపథ్యంలో నగదు, మద్యం, ఇతర వస్తువులను అక్రమంగా తరలించకుండా పోలీసులు, అధికారులు ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. భిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద ఎస్సై సాయికుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. పరిమితికి మించి నగదును తీసుకెళ్లొద్దని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.